# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 21.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 206 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మంగళవారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-05. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి పగలు 12-40 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: చిత్త రాత్రి 11-37 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-53 నుంచి మర్నాడు ఉదయం 7-41 వరకు. రాహుకాలం: పగలు 3-15 నుంచి సాయంత్రం 4-40 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-10 నుంచి పగలు 12-01 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-22 నుంచి సాయంత్రం 6-11 వరకు.



## స్వర్ణయుగం మొదలైంది

అక్రమ వలసలకు ఇప్పటికిప్పుడు అడ్డుకట్ట

అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తా

అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

› 7



## ప్రియుడిని చంపిన యువతికి ఉరి

కేరళ కోర్టు సంచలన తీర్పు › 7

## డాక్టర్‌ను రేప్ చేసి హతమార్చిన దోషికి జీవితఖైదు!



ఆర్జీకర్ కేసులో కోల్‌కతా కోర్టు శిక్ష

## రైతు ఆత్మహత్యలపై

# బీఆర్ఎస్ కమిటీ

సాగుసంక్షోభ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం


మాజీ మంత్రి సింగిరెడ్డి చైర్మన్‌గా 9 మందితో బృందం

2 వారాల తర్వాత ప్రభుత్వానికి, పార్టీ అధినేతకు నివేదిక

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి




**కమిటీ సభ్యులు వీరే:** సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, కోటిరెడ్డి, యాదవరెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్




రాష్ట్రంలో రైతుల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. ఏడాదిగా దాదాపు ప్రతిరోజూ ఏదో ఒక మూలన అన్నదాత బలవన్మరణానికి పాల్పడుతున్నాడు. ఇప్పటికి 410 మంది బలవంతంగా తమ ప్రాణాలు తీసుకున్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని పండుగగా మార్చిన బీఆర్ఎస్.. నేడు సంక్షోభ స్థితిలోనున్న రైతాంగానికి భరోసా ఇవ్వబోతున్నది. అన్నదాతల బలవన్మరణాలు, సాగు సంక్షోభంపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమైంది.

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగు నీటి వసతి కల్పించే విషయంలో సర్కారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో › 2వ పేజీలో

## ఇప్పటికి రాలిన మట్టిపూలు 406






# మరో నలుగురి బలవన్మరుణం

**అప్పుల బాధలో అన్నదాతల ఆత్మహత్య**

పంట దిగుబడి రాక, పెట్టుబడులు భారమై పురుగుల మందు తాగిన ఇద్దరు..

అప్పులతో బోరు బావి తవ్వించినా నీళ్లు పడక, రుణమాఫీ కాక ఉరేసుకున్న ఇద్దరు..

రాష్ట్రంలో ఒక్కరోజే నాలుగు చోట్ల ఘటనలు

మానవపాడు/సంగెం/దోమ, జనవరి 20 : రాష్ట్రంలో రైతుల మరణ మృదంగం మోగుతూనే ఉన్నది. అన్నదాతల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజుల్లో ఇద్దరు రైతుల బలవన్మరణం నుంచి కోలుకోకముందే సోమవారం మరో నాలుగు జిల్లాల్లో అప్పుల బాధతో నలుగురు యువ రైతులు ప్రాణాలు వదిలారు. వేసిన పంటలు చేతికిరాక.. వచ్చిన పంటకు సరైన మద్దతు ధర లేక.. బోరు బావుల్లో నీళ్లు పడక అప్పులు భారమై ముగ్గురు, రుణమాఫీ కాక మనస్తాపంతో ఒకరు తనువు చాలించారు. జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు, వరంగల్ జిల్లా సగెం మండలం పోచమ్మతండా, › 2వ పేజీలో

# నాడు ధగధగ నేడు ధర దడ



తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కరచాలనం చేస్తున్న హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, చిత్రంలో మండలిలో విపక్ష నేత మధుసూదనాచారి

### దారుణంగా పడిపోయిన భూముల ధర

- కేసీఆర్ పాలనలో రూ.కోటి పలికిన ఎకరం
- నా బిడ్డ కోటీశ్వరురాలైందని సంబురపడ్డం
- ఇప్పుడు ఎకరం 70లక్షలకూ అడిగేటోళ్లే లేరు
- కేసీఆర్ హయాంలో సకల జనం సల్లగున్నరు
- కాంగ్రెస్ పాలనలో అందరం బాధపడుతున్నం
- హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో భూముల ధరలు భారీగా పడిపోయాయని హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రం ఏర్పడకముందు 2 లక్షలకు ఎకరం పలికిన భూమి కేసీఆర్ పాలనలో కోటి రూపాయల వరకు చేరిందని, మళ్లీ ఇప్పుడు 70 లక్షలకు కూడా ఎవరూ అడగడం లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో మాట్లాడిన శ్రీనివాస్ తన అనుభవాన్ని పంచుకున్నారు. తెలంగాణలో సకల జనులు సమస్యల్లో చిక్కుకున్నారని వాపోయారు. "నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మా పెద్దపాపను › 2వ పేజీలో

# నల్లమలలో మైనింగ్‌పై కన్నెర్ర



నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలో పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

మైలారంలో స్థానికుల రిలే దీక్షలు.. తెల్లవారుజామునే ముందస్తు అరెస్టులు

రోడ్డుకడ్డంగా ముళ్లకంపలతో నిరసన.. ఆత్మహత్యకు యత్నించిన మహిళ

ప్రాణాలు పోయినా తవ్వకాలు జరగనివ్వబోమని స్థానికుల హెచ్చరిక

ఆందోళనకు మద్దతు తెలిపిన పౌర హక్కుల నేత హరగోపాల్ అరెస్ట్

అచ్చంపేట, జనవరి 20 : నల్లమలలో మైనింగ్ మాఫియా ఆగడాలపై స్థానికులు భగ్గుమన్నారు. సీఎం సొంత ప్రాంతమైన నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారం గ్రామాన్ని ఆనుకొని ఉన్న పలుగు రాళ్ల గుట్టను మైనింగ్ మాఫియా ముడిసరుకును (తెల్లరాయి) వెలికితీసే పనులు చేపట్టింది. దీన్ని నిరసిస్తూ సోమవారం గ్రామంలో రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టగా.. పోలీసులు తెల్లవారుజామున 5 గంటలకే గ్రామంలోకి చొరబడి పలువురిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శాంతియుతంగా దీక్షలు చేపట్టిన వారిని అరెస్టు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇందుకు నిరసనగా స్థానికులు రహదారిపై అడ్డంగా ముళ్లకంప, కట్టెలు వేసి సాయంత్రం వరకు ఆందోళన చేపట్టారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకే పోలీసులు › 12వ పేజీలో



## జలతరంగనాయకసాగర్!

గోదావరిని తెలంగాణకు జలహారంగా మలిచేలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుతం. రాష్ట్ర సాగుకు అది లైఫ్‌లైన్‌గా మారింది. ఓ పిల్లర్ కుంగితే దాన్ని పట్టుకుని కాళేశ్వరమే పనికిరాదన్న కబోదులకు కండ్లు తెరిపించే దృశ్యమిది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని విర్రగవీగేవారికి చెంపపెట్టు చిత్రం ఇది. గోదావరి జిల్లాల చేరికతో నిండుకుండలా మారిన రంగనాయకసాగర్ విహంగ వీక్షణ దృశ్యమిది.

## భద్రంగానే బడే చొక్కారావు!

ఎన్‌కౌంటర్‌పై వీడిన ఉత్కంఠ

3 రోజులుగా వదంతులు షికారు

కుటుంబానికి అందిన క్షేమ సమాచారం › 12



## అమెరికాలో హైదరాబాద్ యువకుడి కాల్చివేత

ఉన్నత చదువుల కోసం యూఎస్

ఉద్యోగాన్వేషణలో వెంటాడిన మృత్యువు › 12



## జ్యూరిచ్ విమానాశ్రయంలో రేవంత్‌రెడ్డి, చంద్రబాబు భేటీ

స్విట్జర్లాండ్‌లోని దావోస్ నగరంలో జరుగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు › 11

# కండ్లముందే 'కృష్ణమ్మ' ఖాళీ

పోతిరెడ్డిపాడు ద్వారానే 220 టీఎంసీలు

తెలంగాణ వాడుకున్నది 170 టీఎంసీలే

ఏపీని కట్టడి చేయని రేవంత్ సర్కార్

సమృద్ధిగా నీళ్లొచ్చినా ఒడిసిపట్టని నిర్లక్ష్యం

కల్వకుర్తి, భీమా, జూరాల ఆయకట్టుకూ కోత..

భీమా ప్రాజెక్టు పరిధిలోనూ క్రాప్ హాలిడే

నీటి వినియోగంపై సోయి లేని ప్రభుత్వం

ఇప్పుడు టెలీమెట్రీలు అంటూ హడావుడి

నేడు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు మీటింగ్

### 7 నెలల్లో 594 టీఎంసీలు మళ్లించిన ఏపీ

**నీటి కుట్రలు.. మళ్లీ మొదలు**

కండ్ల ముందే కృష్ణమ్మను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖాళీ చేస్తున్నది. గడిచిన 7 నెలల్లోనే 594 టీఎంసీలను మళ్లించుకున్నది. అయినా నదీజలాలను ఒడిసిపట్టకుండా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు కండ్లప్పగించి చూస్తూ వస్తున్నది. కృష్ణా జలాల్లో ఇప్పటివరకు 170 టీఎంసీలను వినియోగించిన రాష్ట్ర సర్కారు, సమృద్ధిగా వర్షాలు కురిసినా నీళ్లు లేవంటూ పాలమూరు ఆయకట్టును పడావు పెట్టింది. నీటిని ఒడిసిపట్టకుండా ఇంతవరకు చోద్యం చూసి, ఇప్పుడేమో టెలీమెట్రీలంటూ హడావుడి చేస్తున్నది. › 10


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 70

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 125

డ్రస్డ్ స్కిన్‌తో కిలో 213

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 147

స్కిన్‌లెస్ కిలో 243

Conditions Apply


# క్లైమాక్స్‌కు లిక్కర్‌రేట్లు?



**తెలంగాణలో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్టు యూబీ ప్రకటన**

ధరల పెంపుపై సర్కారు సానుకూలంగా స్పందించిదని బీఎస్ఈకి లేఖ › 11

బీరు బేసిక్ ధర మీద 19% అదనంగా పెంచేందుకు ప్రభుత్వం సూచనప్రాయ అంగీకారం

ధరల పెంపు కోసం ప్రభుత్వం, బీరు కంపెనీల దొంగాటను ముందే చెప్పిన 'నమస్తే తెలంగాణ'

## ముగిసిన పోలీస్ ఆరోగ్య భద్రత

**రాష్ట్ర వ్యాప్తంగా దవాఖానల్లో నిలిచిన అడ్మిషన్లు**

తీవ్ర అవస్థలు పడుతున్న పోలీసు కుటుంబాలు

వంద కోట్లు ఇవ్వలేమని చేతులెత్తేసిన ఆర్థికశాఖ

24న విదేశాల నుంచి రానున్న ముఖ్యమంత్రి

ఆరోగ్య భద్రత కార్యాలయానికి కాల్స్ తాకిడి

ముందే హెచ్చరించినా చలనం లేని ప్రభుత్వం

చర్చలు జరుగుతున్నాయి: డీజీపీ జితేందర్ › 11

## టీచర్ల స్వాప్ బదిలీల్లో వింతలు

- హనుమకొండ నుంచి వరంగల్‌కు.. వరంగల్ నుంచి హనుమకొండకు
- అత్యంత సమీపంలోని జిల్లాలకు బదిలీలు
- విస్మయం వ్యక్తంచేస్తున్న టీచర్లు
- 834 మందిని బదిలీచేస్తూ ఉత్తర్వులు › 11

## జేఈఈలో డిజిలాకర్ రిజిస్ట్రేషన్

ఈ ఏడాది నుంచి ప్రశ్నల్లో 'నో ఛాయిస్'

రేపటి నుంచి మెయిన్స్-1 పరీక్షలు › 9